30న తోటపల్లి ఐటిడిఏ పార్క్ వద్ద యోగాంధ్ర

కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 30న తోటపల్లి ఐటిడిఏ పార్క్ వద్ద యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. గురువారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. యోగాంధ్ర కార్యక్రమంను జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఆయన చెప్పారు. పర్యాటక ప్రాంతాలలో నిర్వహణలో భాగంగా ఈ నెల 30వ తేదీన తోటపల్లి తోటపల్లి ఐటిడిఏ పార్క్ వద్ద యోగ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జూన్ 5న సీతంపేటలో... జూన్ 5న సీతంపేట ఎన్ టి ఆర్ అడ్వెంచర్ పార్క్ లోనూ, 12న మక్కువ మండలం వెంగళరాయసాగర్ వద్ద గల ఏనుగు కొండ దగ్గర యోగ కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాస్టర్ ట్రైనర్ల శిక్షణ పూర్తి చేశామని, గ్రామ, మండల స్థాయిలో యోగా శిక్షకులకు శిక్షణ కార్యక్రమాలు జరుగు తోందని, ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగ స్వాములై జయప్రదం చేయాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి నుంచి యోగ పోటీలు ప్రారంభం అయ్యాయని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తదితర అధికారులు పాల్గొన్నారు.

జంఝావతి ప్రాజెక్టు సామూహిక హారతికి మద్దతు : సిపిఐ

విశాలాంధ్ర-పార్వతీ పురం టౌన్: ఐదు దశాబ్దాలుగా ఎగ్రారిత్తకాని జంఝావతి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఐక్య పోరాటం చేయాలనీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య లు పిలుపునిచ్చారు. జంఝావతి నిర్మాణ సాధన కోసం ఈ నెల 30న శుక్రవారం ఉదయం 9 గంటలకు పార్వతిపురం మన్యం జిల్లా కొమరాడ మండలం రాజ్యలక్ష్మిపురం సమీపంలోని జంఝావతి ప్రాజెక్టు వద్ద సామూహిక హారతి కార్యక్రమానికి సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాము, అంతేకాక ప్రత్యక్షంగా పాల్గొంటున్నామని తెలిపారు.

డిఐఇఓగా నాగేశ్వరరావు

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీ డియట్ ఎడ్యు కేషన్ ఆఫీసర్(డిఐఇఓ) గా వై. నాగేశ్వరరావు నియమి తులయ్యారు. గురువారం కలెక్టర్ ఎ. శ్యామ్‌ప్రసాద్ ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంటర్మీడియట్ విద్యా ప్రమాణాలు మెరుగు పరచడం, మంచి ఫలితాలు సాధించడం పట్ల దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

గ్రామదేవతల జాతరను విజయవంతం చేయాలి

కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలో జూన్ 1 2 3 తేదీలలో నిర్వహించే గ్రామ దేవతలైన ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ, బంగారమ్మ గ్రామదేవత ఉత్సవాలను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.జాతర నిర్వహణపై అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే అవకాశం ఉందని జాతర జరిగే మూడు రోజులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జాతరకు వచ్చే బంధువులకు త్రాగునీరు తదితర మౌలిక సౌకర్యాలను పక్కాగా ఏర్పాటు చేయాలని,ఇతర ప్రాంతాల నుంచి వచ్చే బంధువులకు భక్తులకు ఆర్టీసీ అసౌకర్యాలు కలగకుండా ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు.మున్సిపల్ పోలీస్ విద్యుత్ రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలన్నారు.

సబ్ జైలును ఆకస్మిక తనిఖీచేసిన డాక్టర్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : విజయనగరం న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి డా:ఎ. కృష్ణ ప్రసాద్ గురువారం స్థానిక సబ్ జైల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. జైలులో వసతులను పరిశీలించారు. ఖైదీలతో ముఖాముఖి మాట్లాడి పరిస్థితులు పట్ల ఆరా తీశారు. నాణ్యమైన ఆహారం అందుతుందా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆదేశించారు. చక్కటి నడవడిక, నైతిక విలువలు వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. జైలు రికార్డులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జడ్జి, ఫస్ట్ క్లాస్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. సౌమ్య జోసెఫిన్ పాల్గొన్నారు.

తోటపల్లి చివరి ఆయకట్టుకు సాగునీరు అందించే విధంగా చర్యలు

సబ్ కలెక్టర్ భరోసా

విశాలాంధ్ర-పాలకొండ: ఇటీవల అనేక పర్యాయాలు తోటపల్లి కాలువాలు ఆధునీకరణ పనుల సాధన సమితి తరపున విజ్ఞాపనలు చేస్తూ వచ్చాం.ఆ మేరకు సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారాం రైతు సంఘాల తో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేశారు.తోటపల్లి బ్యారేజ్ వద్ద పాత కుడి ఎడమ కాలవాలకున్న షట్టర్సు సరిగా పనిచేయకపోవడం వలన నీటి ప్రవాహాన్ని నియంత్రించలేని స్థితిలో ఉండటంవల్ల ప్రధాన సమస్య ఎదురవుతుందని చెప్పగా దీనిపై జల వనరుల శాఖ డి.ఇ.ఇ గనిరాజు మాట్లాడుతు 16 లక్షల రూపాయలు వ్యయంతో షట్టర్స్ ఏర్పాటు చేయుటకు సాంకేతిక పరమైన అనుమతులు వచ్చేయని తదుపరి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ కు సాగునీరు విడుదల చేసే నాటికి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.ప్రధాన సమస్యలైనా కాలువలో ఉన్న పూడికలను,తుప్పలు,డొంకలను తొలగించాలని కోరగా వాస్త పరిస్థితులను సంబంధిత జల వనరుల శాఖ డి ఇ ఇ గని రాజు ద్వారా తెలుసుకోవడం జరిగింది.ఆధునీకరణ పనులు పూర్తయితే గాని పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వడం ఇబ్బందికరమైన పరిస్థితి.ప్రస్తుత కాలువపై ఉన్న కట్టడాలు కూలిపోయి పనిచేయని పరిస్థితిలో ఉన్న కారణంగా చివరి వరకు సాగునీరు ఇవ్వడం కోసం నా వంతు ప్రయత్నం చేయిస్తానని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. కుడి,ఎడమ కాలువ పరిధిలో 38 మంది లస్కర్ లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం పని చేస్తున్న వారిలో వయసు మళ్లుతున్నవారు ఉన్నారని ప్రస్తుతం 31 మంది అవసరం ఉందని సాధన సమితి కార్యదర్శి బుడితి అప్పలనాయుడు విషయాన్ని వివరించగా దీనిపై జిల్లా కలెక్టర్ వారికి తెలియజేస్తామని వెల్లడించారు. ఎన్నో ఏళ్లగా సమస్యలు వెంటాడుతున్న నేపథ్యంలో బ్యారేజీ మరియు పాలకొండ డివిజన్ వారితోను మరియు తోటపల్లి ప్రాజెక్ట్ కమిటీ వారి తో కలిపి సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞాపన పత్రం ఇవ్వగా సాధన సమితి కోరిన ప్రాప్తికి సంయుక్త సమావేశం జూన్ 4న నిర్వహించుటకు కావలసిన వారిని పిలిపించాలని జల వనరుల శాఖ డి.ఇ.ఇ గనిరాజు కు బాధ్యతలు అప్పజెప్పారు. సాగునీటి సమస్యపై రైతుల ఆందోళన చెందువలసిన పనిలేదని అవసరమైన మేరకు తగినంత సమయాన్ని కేటాయించి సాగు నీరు ఖరీఫ్ సీజన్లో అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు చేబోదుల లక్ష్మీనారాయణ, బుడితి అప్పలనాయుడు, రౌతు సోంబాబు(అధ్యక్షులు) గుడివాడ నీటి సంఘం సాధన సమితి నాయకులు కోరాడ సూర్యనారాయణ (బాబు), గురుబిల్లి అప్పలనాయుడు(జిల్లా గౌరవ అధ్యక్షులు)ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,వావిలపల్లి రమణమూర్తి(జిల్లా ఉపాధ్యక్షులు)ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు సాధన సమితి నాయకులు బివి రమణ, గుడివాడ నీటి సంఘం డైరెక్టర్ పామోటి వైకుంఠ రావు,వడమ నీటి సంఘం డైరెక్టర్ అంపోలు చిన్నమనాయుడు,విశ్రాంతి ఉద్యోగ సంఘాల నాయకులు కనపాక చౌదరి నాయుడు, తో పాటు ఇరిగేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

నవధాన్యాలతో భూసారం పెరుగుదల

విశాలాంధ్ర-పాచిపెంట : నవధాన్యాలు సాగు చేసి కలియ దున్నడం ద్వారా భూసారాన్ని పెంచవచ్చని భూమిలో ఎంత ఎక్కువ సేంద్రియ పదార్థం ఉంటే అంత ఎక్కువగా రసాయన ఎరువులు పై ఆధారపడడం తగ్గుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు, మండలంలో గల చెరుకుపల్లి గ్రామంలో రైతు మన్యం చంద్రశేఖర్ తన ఐదు ఎకరాల పొలంలో వేసిన ఎక్కువగా పెరిగిన నవధాన్యాలను గురు వారం పరి సెలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేలలో ఎన్ని ఎక్కువ రకాలను వేసి కలియ దున్నితే అంతా ఎక్కువ సూక్ష్మజీవులు వేర్ల వ్యవస్థ చుట్టూ చేరి జీవ ద్రవ్యాన్ని పెంచుతాయని అన్నారు. నేలలో ఎంత ఎక్కువగా జీవ వైవిధ్యం ఉంటే నేలలు అంత ఎక్కువగా సారవంతం అవుతాయని తెలిపారు .ఈ సందర్భంగా రైతు చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను 18 రకాల విత్తనాలను కంది గోంగూర తోటకూర అలసందలు పెసర మినుము మొక్కజొన్న జోడి గంటి తెల్ల జొన్నవంటి విత్తనాలను చల్లానని ఇప్పుడు ఏపుగా పెరిగాయని కలియ దున్నిన తర్వాత మూడు ఎకరాలలో మొక్కజొన్న రెండు ఎకరాలలో పసుపు పండిస్తానని తెలిపారు. వరికి ముందు కూడా రైతులందరూ నవధాన్యాలు వేసుకుని కలియ దున్నుకుంటే నేల సారవంతమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో విఏ ఏ నాగమణి ఏపీ సీఎం అఫ్ ప్రతినిధులు విజయ్ మరియు సురేష్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణం వేగవంతం చేయండి

విశాలాంధ్ర-సాలూరు: గృహ నిర్మాణం వేగవంతం చేయాలని గృహ నిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ వెంకటరమణ కోరారు. గురువారం సాలూరు మున్సిపా లిటీలో గుమడాం 4, 5 లే-ఔట్ లలో సందర్శిం చారు. ప్రభుత్వం అదనపు ఆర్థిక సహా యాన్ని సైతం అందించిందని ఆయన పేర్కొన్నారు. అదనపు సహాయం పొందిన లబ్ధిదారులు మరింత వేగవంతం చేయాలని పేర్కొన్నారు. నిర్మాణాలు పూర్తి చేయకపోతే నిబంధనల మేరకు రద్దు చేసే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. 1550 లబ్ధిదారులకు అదనపు సహాయం పొందారని ఆయన చెప్పారు. జూన్ 10వ తేదీ లోగా బేస్మెంట్ స్థాయి నుండి బేస్మెంట్ స్థాయి నుంచి లింటెల్ స్థాయికి, లింటెల్ స్థాయి నుండి పైకప్పు వేసే స్థాయికి దశలు మారే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ జి.సోమేశ్వర రావు, సాలూరు మున్సిపాల్ కమీషనర్ కృష్ణారావు, పట్టణ హౌసింగ్ ఏఈ శ్రీనివాస్,మరియు సిబ్బంది, పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామిఆలయంలో

ముడుపుల పూజలకు అనూహ్యస్పందన

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖినది ప్రక్కనేగల శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలలో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ముడుపులు పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు వీనపాటిశ్రీనివాసాచార్యులు, వీనపాటి రామానుజాచార్యులు, టిటిడి పారాయణకర్త కె.శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈపూజలను నిర్వహించారు. వేకువ జామునుండే దూరప్రాంతాలనుండి పెద్ద ఎత్తున వాహనాలలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ముడుపులుపూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులుతెచ్చినపూలతోనే స్వామివారిని ఆలయ అర్చకులు వెంట వెంటనే అలంకరించినతీరు భక్తులను ఎంతగానో ఆకట్టుకొని భక్తులు ఫోటోలు తీసుకోవడానికి పోటీ పడుతుంటారు.కొబ్బరికాయలు అరటిపల్లు,కుంకుమ, పసుపుతో భక్తుల గోవింద నామస్మరణతో ఆలయములో నిర్మలమైన మనస్సుతో 27సార్లు ఆలయంచుట్టూ ముడుపులు పట్టుకొని ప్రదక్షిణలను చేస్తూ స్వామివారికి పూజలు చేస్తున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. ముడుపుల పూజలలో ఆలయధర్మకర్త చెలికాని వెంకట గోపాలకృష్ణ భారతిదంపతులతో పాటు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులంతా ముడుపుల పూజలో పాల్గొన్నారు. ఆలయ ప్రధానఅర్చకులతో పాటు పవన్ ఆచార్యులు, మురారి, మనోజ్ ఆచార్యులు ,కృష్ణమోహన్ ఆచార్యులు, ప్రసాద్,మురారీ, పవన్ కళ్యాణ్, విహారి, కిరీటి, రఘురాంఅర్చకులు దగ్గరుండి పూజలు చేయించడంతోపాటు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసారు.

బొర్రా గుహల వద్ద 1100 మందితో పర్యాటక యోగ

యోగాభ్యాసనకు ప్రజలందరూ నమోదు చేసుకోండి : జేసీ

విశాలాంధ్ర-పాడేరు/ అనంతగిరి : యోగాంధ్ర సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పర్యాటక కేంద్రమైన బొర్రా గుహలు వద్ద 1100 మందితో యోగ సాధన కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి డా. ఎంజే అభిషేక్ గౌడ గురువారం ఉదయం పర్యాటక యోగాను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ, ప్రజలందరూ యోగ సాధనలో భాగ స్వాములు కావాలని విజ్ఞప్తి చేసారు. జిల్లా నుండి 4,32,545 మంది ప్రజలు యోగాలో భాగస్వాములు కావలసి ఉండగా ఇప్పటి వరకు 1,54,421 మంది మాత్రమే నమోదు చేసుకున్నారని, మిగిలిన వారు త్వరితగతిన నమోదు చేసుకోవాలని జేసి సూచించారు. అదేవిధంగా ట్రైనీలుగా 3,168 మంది నమోదు కావలసి ఉండగా ఇప్పటి వరకు 1,921 మంది నమోదయ్యారని తెలి పారు. తహసిల్దార్లు, ఎంపి డిఓలు, సచివా లయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ట్రైనీల నమోదు ప్రజల నమోదును వేగవంతం చేయాలని ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్లను మండల గ్రామ స్థాయిలో ఉన్న ట్రైనర్లతో మ్యాపింగ్ పూర్తయినందున, ట్రైనర్లు త్వరగా శిక్షణ పూర్తీ చేసుకుని ప్రజలకు శిక్షణ అందించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న యోగ పోటీలలో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా 854 పోటీలు నిర్వహించగా 3,107 మంది పోటీలలో పాల్గొన్నారని, 2,473 మందిని విజేతలుగా ప్రకటించి పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందని జేసి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అరకు శాశన సభ్యులు రెగం మత్స్య లింగం, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, అనంతగిరి ఎంపిపి శెట్టి నీలవేణి, పలువురు జిల్లా అధికారులు, చుట్టుపక్కల ప్రజలు, విద్యార్థులు, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది, పలువురు పర్యాటకులు పాల్గొన్నారు.

మండలంలో కురిసిన భారీ వర్షం

స్తంభించిపోయిన జనజీవనం

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాయు గుండంగా మారి మండలంలోని గురువారం భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. మండలంలోని రెండు రోజులపాటు కురిసిన వర్షానికి గెడ్డవాగులు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో గెడ్డకు అవతల ఉన్న ఆయా గ్రామాల గిరిజనులు వివిధ నిత్యవసర సరుకులు తీసుకునేందుకు మండల కేంద్రానికి రాలేక పోయారు. గ్రామంలోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏకధాటిగా మండలంలో రెండు రోజులు కురిసిన వర్షానికి కొన్ని ప్రధాన రహదారులు జలమయ మయ్యాయి. కురిసిన వర్షానికి మండల కేంద్రంలోని కొండ వాగుల నుంచి వరద నీరు సరైన డ్రైనేజీ లేక గ్రామంలో ప్రవహించడంతో గ్రామస్తులు పలు ఇబ్బందులు పడ్డారు.

యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం

ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

విశాలాంధ్ర-అనంతగిరి: అరకు నియోజక వర్గం,అనంతగిరి మండలం బొర్రా గుహల వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యం లో గురువారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు టూరిస్ట్ డెస్టినేషన్ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా. ముఖ్య అతిథిగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొని అనంతరం యోగా గురువు చెప్పిన విధంగా ఎమ్మెల్యే ,జిల్లా అధికారులు & ఉద్యోగస్తులతో కలిసి యోగ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యమని,యోగా గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆరోగ్యవంతమైన జీవనానికి ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగ చేయాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యతో పాటు పాఠశాల స్థాయి నుండి యోగా చేస్తూ మానసిక ఉల్లాసాన్ని పొందీ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు. ప్రస్తుత జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ సబ్ కలెక్టర్ సౌర్యా మాన్ పటేల్ అనంతగిరి మండలం ఎంపీపీ శెట్టి నీలవేణి వైసిపి అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా సూర్యనారాయణ, అరకు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు రేగబోయిన స్వామి, బొర్రా సెగ్మెంట్ సూపర్ ఎంపీటీసీ డొనేటి డానియల్, మాజీ అనంతగిరి మండలం జెడ్పిటిసి దూరు గంగన్న దొర, వాలసి గ్రామపంచాయతీ సర్పంచ్ సెంబీ సన్యాసిరావు, లంగువర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ జాన్ని సన్యాసి రావు, కోనాపురం గ్రామపంచాయతీ సూపర్ సర్పంచ్ గూబాయ్ రఘునాథ్, వైసీపీ అనంతగిరి పార్టీ ఉప అధ్యక్షుడు పాడి కృష్ణమూర్తి జిల్లా, మండల స్థాయి,ప్రభుత్వ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల భారీ వర్షం

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలంలోని గురువారం భారీ వర్షం కురిసింది. తెల్లారి నలుగు గంటల వరకు ఏకదాటి వరకు కురసిన భారీ వర్షానికి మండలంలోని బొయితిలి పంచాయతీ రాసవీధి కల్వర్టు పైకి వరదనీరు ప్రవేశించి రాకపోకలకు అంతరాయం కలిగింది. అలాగే దిగారపల్లి గ్రామానికి చెందిన పంటపొలాలు నిండానీటమునిగింది. మధ్యహ్నాం వర్షం తగ్గుముఖం పట్టడంతో మండల వాసులు ఊపిరిపీల్చుకున్నారు.

పోతవరం లో గుట్టుగా రంగురాళ్ల తవ్వకాలు

విశాలాంధ్ర-కొయ్యూరు: మండలంలోని ఏజెన్సీ మారుమూల నున్న ' పోతవరం కూనుకూరు సరిహద్దుల్లో గత కొంతకాలం గా ముమ్మరంగా రంగురాళ్ళ తవ్వకాలు జోరుగా సాగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. కొండఎత్తు గుట్టల్లో విలువైన ఖరీదు గల రంగురాళ్ల కు రెండు గ్రామాలకు చెందిన వారే గుట్టుచప్పుడు లేకుండా తవ్వకాలు జరుపుతున్న ప్రచారం బయిట పడింది.విశ్వాసనీయ సమాచారం మేరకు కొయ్యూరు మండలం భూదరాళ్ల పంచాయితీ పోతవరం - కునుకూరు గ్రామాలకు చెందిన స్థానికులులే ఈ రంగురాళ్ళ తవ్వకాలు సాగిస్తున్నారని వేరే ప్రాంతం వాళ్ళను ఆ ప్రాంతానికి రాకుండా చేస్తున్నట్లు తెలిసింది. దీంతో గురువారం ఒక బీజేపీ నాయకుని బృందం ఆ గ్రామం వెళ్లి దాదాపు లక్షన్నర రూపాయిల వరకు రంగురాళ్ల (సరుకు) ను కొనుగోలు చేసినట్లు ప్రచారం ఉంది. పోతవరం ప్రాంతంలో రంగురాళ్ల తవ్వకాలు దాదాపు వారం రోజులుగా సాగిస్తున్నట్లు భారీ స్థాయిలో వ్యాపారం జరిగిన ప్రచారం పలువురు అనుకుంటున్నారు.అయితే ఇంతవరకు ఆ ప్రాంతంలో రంగురాళ్ల తవ్వకాలు సాయిగిస్తున్న పరిస్థితి బయిటకు వెళ్ల కుండా గుట్టుచప్పుడు కాకుండా ఒకే గ్రామం వాళ్ళే తవ్వుకుంటున్నట్లు తెలిసింది. కొందరు వ్యాపారులు వెళ్లి రావటం.. చేస్తున్నా రెండు రోజులుగా వీటి తవ్వకాలు జోరు పెంచటం తో ఈ తవ్వకాల ప్రచారం లో ఉంది.

రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీ పై ఏర్పాట్లు

మండల తాసిల్దార్ టి. రామకృష్ణ

విశాలాంధ్ర-జీ.కే వీధి: రేషన్ పంపిణీని జూన్ 1 నుండి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుం టున్న విషయం తెలిసిందే. మండలంలోని రేషన్ షాపుల వద్ద పంపిణీ పై పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని గూడెం కొత్తవీధి తాసిల్దార్ టి.రామ కృష్ణ తెలిపారు.రేషన్ షాపులు తెరిచి ఉంచే తేదీలు, సమయాల్ని కూడా ప్రకటించ ఉన్నామని,వీటి ప్రకారమే జూన్ నెల నుంచి బియ్యం కార్డు దారులు సరుకులు తీసుకోవాల్సి ఉంటుందనీ.ఆ తేదీ దాటిపోతే సరుకులు తీసుకోవడం కష్టమవుతుంది.దీంతో రేషన్ కార్డు దారులు కొత్తగా రేషన్ షాపుల్లో రేషన్ ఇవ్వబోయే తేదీలు, సమయాల్ని ఒకటో తారీకు నుండి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు రేషన్ దుకాణా లు తెలిసి ఉంటాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల్లో జూన్ 1 నుంచి 15వ తేదీ వరకూ రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ అందుకోసం మండలం లోని రేషన్ దుకాణాల లోని ప్రజలకు ఇబ్బంది లేకుండా పంపిణీపై చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లీగల్ మెట్రోపాలజీ అధికారి కే.రత్నా రాజు,తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన రహదారితో ఇక్కట్లు

రవాణాకు ఇబ్బంది పడుతున్న గిరిజనులు

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

విశాలాంధ్ర-అరకులోయ: మండలంలోని బస్కి పంచాయితీ కుంటిరంగిని నుంచి డుంబ్రిగూడ మండలం గాంధ గ్రామం వరకు ఐదు గ్రామాల్లోని మట్టి రోడ్డు వర్షాకాలంలో అధ్వానంగా ఉండటంతో ఆ గ్రామాల గిరిజనులు రవాణాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మట్టి రోడ్డు కావడంతో వర్షాలు కురిసినప్పుడు రోడ్డంతా బురద మయంగా మారుతుండంతో గిరిజనులు కాలిబాటన నడిచి వెళ్లడానికి, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో రవాణా చేయాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏడాది నిత్యం వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఉం టుందని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గిరిజనుల గ్రామాలు కావడంతో అధికారులు కూడా ఆ గ్రామాలకు రోడ్డు నిర్మించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారి అధ్వానంగా ఉండడంతో అనారోగ్యానికి గురైన వ్యాధిగ్రస్తులను కూడా రాత్రివేళల్లో హాస్పిటల్ కు తరలించడానికి తీవ్ర కష్టాలు పడుతున్నామని గిరిజనులు అంటున్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన రోడ్డుకు మోక్షం కలగట్లేదని రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు ఆ గ్రామ గిరిజనులు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే అంబులెన్స్ వాహనాల కూడా వెళ్లలేని దుస్థితి దీనివల్ల సకాలంలో వ్యాధిగ్రస్తులను హాస్పటల్ లో తరలించ లేకపోతున్నామని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులు పండించే అటవీ ఉత్పత్తులు వారపు సంతలో తరలించాలన్న మండల కేంద్ర పరిధిలో అత్యవస పరిస్థితిలో వెళ్లాలనుకున్న కాలినడకకే ఆ గ్రామస్తులకు శరణ్యమతుంది. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో తారు రోడ్డు నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

మార్గమధ్యలో గిరి మహిళ ప్రసవం

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: మార్గమధ్యలో ప్రసవించిన సంఘటన దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పోతంగి పంచాయతీ పనసపుట్టు గ్రామానికి చెందిన గొల్లూరి లక్ష్మి అనేగిరి మహిళకు గురువారం పురిటి నొప్పులు రావడంతో వారి కుటుంబీకులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. అంబులెన్స్ కోసం గ్రామం నుంచి రోడ్డు మార్గాన తీసుకు వెళ్తుండగా అంబులెన్స్ రాకముందే మార్గమధ్యలోనే ప్రసవించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ప్రసవించిన తర్వాత తల్లి, బిడ్డ కూడా క్షేమంగా ఉన్నారని కుటుంబీకులు తెలిపారు.

స్థాపితం:1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతం :
ఎటపాక, మారేడుమిల్లి
సంప్రదించవలసిన నెం :
డి.యర్రయ్యరెడ్డి, జిల్లా బ్యూరో చీఫ్
7989138129

గంజాయితో పారిపోతున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

విశాలాంధ్ర- మోతుగూడెం: బుధవారం మోతుగూడెం ఎస్సై ఎస్ కే సాదిక్ కు రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహన తనిఖీ నిర్వహించగా డొంకరాయి నుంచి చింతూరు వైపుకు నడకదారిలో వెళుతున్న ఒక వ్యక్తి పోలీస్ వారినిచూసి పారిపోవుటకు ప్రయత్నించగ పోలీస్ సిబ్బంది అతని పట్టుకొనగా ఆయన దగ్గర మూడు కేజీల గంజాయి మరియు600 గ్రాముల లిక్విడ్ గంజాయి పట్టుబడిందని, పట్టుబడిన వ్యక్తి మీద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై ఎస్ కే సాదిక్ తెలియజేశారు.

విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మం డల కేంద్రం శాఖ గ్రంథాల యంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యం లో గురువారం విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజు న బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర- సీతా నగరం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో జరుగుతున్న టైల రింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ గురువారంనాడు ఆకస్మికంగా సందర్శించారు. శిక్షణ పొందు తున్న మహిళలతో మాట్లాడారు. శిక్షణ ఎలా కొనసాగుతుంది అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక గ్రూపులలో ఉండే మహిళలు ఇటువంటి శిక్షణలు తీసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని తెలిపారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ పాల్గొన్నారు.

యోగ ఆరోగ్యానికి ఎంతో అవసరం

ఐటీడిఏ పి ఓ

విశాలాంధ్ర-చింతూరు: యోగ చేయటం ప్రతి వ్యక్తికి ఆరోగ్యానికి మంచిదని ఐటిడిఎ పి ఒ అపూర్వ భరత్ పేర్కొన్నారు. గురువారం 11వ అంతర్జాతీయ యోగా డే దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం శబరి నది ఒడ్డున యోగా శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ఉద్యోగులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జూన్ 5న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం : పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో జూన్ 5న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. వనంమనం కార్యక్రమం క్రింద జూన్ 5న మొక్కలు నాటే కార్యక్రమంపై గురువారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల మొక్కలను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలో పచ్చదనం శాతం పెంచడమే లక్ష్యమని చెప్పారు. జిల్లాలో 38 శాతం పచ్చదనం ఉందని, దానిని 50 శాతంకు పెంచాలని యోచిస్తున్నామన్నారు. అటవీశాఖ మొక్కలు పంపిణీ చేయాలని, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఉద్యాన శాఖ, అటవీ శాఖ, జలవనరుల శాఖ తదితర శాఖలు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద నివారణకు హెల్మెట్ తప్పనిసరి

హెల్మెట్ పై అవగాహన కల్పించిన ఎస్సై పాపి నాయుడు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ప్రమాద నివారణకు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని దుంబ్రిగుడ ఎస్సై పాపి నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని చాపరాయి జలవిహారిలో గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులతో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంలో ప్రయాణించే టప్పుడు వాహనంలో ఒక్కరు, ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని ప్రయాణించేటప్పుడు ఇద్దరు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. ప్రయాణం చేసేటప్పుడు అనుకోకుండా హఠాత్తుగా ఏదైనా ప్రమాదం జరిగిన హెల్మెట్ ద్వారా రక్షణ పొందవచ్చు అని చెప్పారు. మనిషికి ప్రధానమైన భాగంలో తలభాగం ప్రధానమైందని, ప్రయాణించేటప్పుడు ప్రధానమైన భాగాలకు ఎటువంటి దెబ్బలు తగలకుండా ఉండేందుకు రక్షణగా ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించి సురక్షితంగా ప్రయాణించి వారి వారి గమ్యానికి చేరాలని ఎస్ఐ పాపి నాయుడు ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు.

యోగాతోనే నూతన ఉత్తేజం

ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్

విశాలాంధ్ర-సీతానగరం: యోగాసనాలతోనే మానవ జీవనాడులను ఉత్తేజపరుస్తాయని, నూతన ఉత్తేజం కలుగుతుందని ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవద్ద జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ యోగాసనాలు అలవర్చుకొనే విధంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మానసిక ప్రశాంతత, పని ఒత్తిడిని జయించేందుకు యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. నిత్యం యోగా, ధ్యానం జీవితంలో భాగం కావాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం భాగ్యం కలుగుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యోగా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, ఆరోగ్య ఆంధ్ర సంకల్పాన్ని చేరుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, అందరూ పాల్గొంటున్నట్లు జూన్ 21 వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.వైద్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది , అంగన్వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది, యోగ శిక్షకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ , ఆయుర్వేద డాక్టర్ తెర్లీ హేమాక్షి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇల్లా ప్రసన్న లక్ష్మి, యోగా శిక్షకుడు ఈదిబిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు,

అభివృద్ధికి దారేది..?

అధ్వానంగా అంతర్గత రహదారులు

విశాలాంధ్ర-కూనవరం: దశాబ్దాలుగా ఎలక్షన్లు వచ్చిన ప్రతిసారి ప్రచారజాతా జీపులు రయ్ రయ్యమని తిరిగిన దారులవి. ప్రచారం ముగిసిందా మళ్ళీ ఎలక్షన్లప్పుడు తప్ప ఆ దారి ఎలా ఉందో ఆ రోడ్డు చివర ఉన్న ఊళ్ళల్లో ఆ ప్రజలు ఎలా ఉన్నారో ఎవరికీ పట్టదు. ప్రభుత్వం ఏదైనా కావచ్చు.కూనవరం మండలంలో బోదునూరు పాలగూడెం గొంది రామవరం, లింగాపురం రేగులపాడు పలు గిరిజన గ్రామాల్లోని అంతర్గత రహదారులు నరకప్రాయంగా మారాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఒక ఆటో కానీ అంబులెన్స్ గానీ వెళ్లడానికి సౌకర్యంగా లేవు. కానీ గ్రామ అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, ఐటిడిఎ ప్రత్యేక నిధులు, గ్రామపంచాయతీ ప్రత్యేక నిధులు, ఆర్థిక సఘం నిధులు ఇలా రకరకాల నిధులు వందల కోట్ల రూపాయలు మార్చి నెలాఖరు కల్లా ఖర్చు మాత్రం అయిపోతాయి. ఈ గ్రామాలకు 40 ఏళ్ల క్రితం అదే రోడ్డు, ఇప్పుడూ అదే రోడ్డు. ఏ గ్రామాభివృద్ధి కైనా కనీస మౌలిక వసతులు అంటే రోడ్డు అత్యంత కీలకం. అదే సరిగ్గా లేకపోతే ఇక అభివృద్ధి కోసం మాట్లాడ్డం అనవసరం.

గిరిజనుల హక్కులపై అవగాహన ఉండాలి

జిల్లా కార్యదర్శి డాక్టరు ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: గిరిజనులకు వారిహక్కులు, భాద్యతల పట్ల అవగాహనా కలిగిన ఉండాలని విజయనగరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డా:ఎ.కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లాలోని జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్సాగిరిజనులు ప్రభుత్వం వారి సంక్షేమం కొరకు పలు సంక్షేమ పథకాలపై అవగాహనా పెంచుకోవాలని సూచించారు. నాగరిక సమాజానికి దూరంగా ఉంటున్న గిరిజనులకు రాజ్యాంగం ద్వారా ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. గిరిజనుల హక్కులు పరిరక్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. సౌమ్య జోస్ఫిన్, డిఆర్డిఎ పిడి. సత్యం నాయుడు, టి. జోగారావు, లోక్ అదాలత్ సభ్యులు,మండల లీగల్ సర్వీసెస్ సిబ్బంది కె. సునీత, జి. గంగాదేవి, పారాలీగల్ వాలంటీర్లు, గిరిజనులు పాల్గొన్నారు.

యోగాతో జీవనాడులు ఉత్తేజం

విశాలాంధ్ర -పార్వతీపురం: యోగాసనాలతో మానవ జీవనాడుల ను ఉత్తేజపరుస్తాయని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా,.ఎస్.భాస్కర్ రావు అన్నారు. గురువారం స్థానిక వైద్య ఆరోగ్య కార్యాలయంవద్ద అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బందికి శిక్షకులు యోగాసనాలపై యోగా గురువు మోహన్ శిక్షణ ఇచ్చారు. ప్రాణాయామంతోపాటు వివిధ భంగిమల యోగాసనాల ను వేయించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి భాస్కరరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ యోగాసనాలు అలవర్చుకొనే విధంగా యోగా గురువుతో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మానసిక ప్రశాంతత, పని ఒత్తిడిని జయించేందుకు యోగా సాధన ఎంత గానో ఉపయోగపడు తుందని చెప్పారు. నిత్యం యోగా, ధ్యానం జీవితంలో భాగం కావాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం భాగ్యం కలుగుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యోగా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, ఆరోగ్య ఆంధ్ర సంకల్పాన్ని చేరుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. వైద్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, సూర్య యోగం శిక్షకులు ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. అలాగే స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కురుపాం, పాలకొండ, సాలూరు లలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ పి .డి టి.కనక దుర్గా, జిల్లా ఆర్ బి ఎస్ కె కోఆర్డినేటర్ డా, టి.జగన్నాథ రావు, ఐ సి డి ఎస్ సి డి పి ఓ లు బి.శ్రీనివాసరావు, జి.సుగుణకుమారి, ఎస్.సుక్కా, తదితరులు పాల్గొన్నారు.

20పేదలు ఆకలి బాధలు పట్టదా ?

సంతతోట రామన్న చెరువు వద్ద ఉపాధి కూలీలు నిరసన

విశాలాంధ్ర -బలిజిపేట: ఎనిమిది వారాలు అవు తున్న ఉపాధి హామీ డబ్బులు ఇవ్వరా? ఉపాధిహామీ డబ్బులు రాక చేతులో డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న ఉపాధి కూలీలు తక్షణమే ఉపాధి కూలీలు బకాయి డబ్బులు చెల్లించాలి పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకుమే 29 బలిజిపేట మండలం లో సంత తోట రామన్న చెరువు దగ్గర ఉపాధి కూలీలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శియమ్మల మన్మధరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రెండు నెలల నుండి చేసిన ఉపాధి పనులకు బిల్లులు రాక పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు దళితులు గిరిజనులు బీసీలు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టప్రకారం పని చేసిన 14 రోజుల్లో బిల్లులు చెల్లించాలని ఉన్న ఆ విధంగా బిల్లులు చెల్లించకపోవడం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడమే నెలలు గడుస్తున్న బిల్లులు చెల్లించకపోతే ఉపాధి కూలీలు ఏ విధంగా బతకాలి, రెండు పూటల పనులు వల్ల సన్నాసిన్న కారు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు వర్షాలు గాలులు పిడుగులు పడే ప్రమాదం ఉన్నది కావున ఒక్క పూట పని పెట్టాలి అలాగే అధికారులు ప్రభుత్వం బకాయి బిల్లులు తక్షణమే చెల్లించాలని ఉపాధి కూలీల ఆకలి బాధను అధికారులు ప్రభుత్వం అర్థం చేసుకోవాలని లేనిపక్షంలో ఉపాధి కూలీలను కదిలించి ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేయవలసి వస్తుందని అన్నారు, కార్యక్రమంలో శంకర్రావు. దేవి. నారాయణరావు. మోహన్ రావు. నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయాలి

ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సచివాలయాల ఎదుట ధర్నాలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: ప్రస్తుతం మెగా డీఎస్సీ విషయంలో ఆదివాసి నిరుద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరించటం సిగ్గుచేటని, ఇప్పటికైనా ఎన్నికలకు ముందు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాట తప్పకుండా జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి ప్రత్యేక చట్టం చేసి ప్రస్తుతం నిర్వహించే మెగా డీఎస్సీ నుంచి ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీ ద్వారా భర్తీ చేసి ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రంపచోడవరం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం రేఖపల్లి ,రాజుపేట వడ్డిగూడెం సచివాలయాల ముందు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సచివాలయ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు అన్యాయం జరిగే విధానాలను పాలక ప్రభుత్వాలు అవలంబించడం సరైనది కాదని సవతి తల్లి ప్రేమను చూపుతూ ఓట్ల కోసం అబద్ధాలు ఆడుతూ గెలిచిన తర్వాత వారి జీవితాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోమని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగిన ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఇలానే వ్యవహరిస్తే సచివాలయాలతో మొదలైన ఉద్యమం ఉవ్వెత్తున ఉద్యమంగా మారుతుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘ నాయకులు మాజీ సర్పంచ్ తుర్రం.బాబురావు సోయం చినబాబు సున్నం.రాజు, పోడియం శ్రీరామ్మూర్తి చిక్కాల రామారావు,కుంజ కన్నయ్య సోడి మల్లయ్య ఆత్మకూరి కాంతారావు బీరబోయిన గౌతం తదితరులు పాల్గొన్నారు.

జంఝావతి బాధిత గ్రామాలలో బైక్ యాత్ర

నేడు జరగనున్న జంఝావతి జలహారతిలో పాల్గొవాలని పిలుపు



విశాలాంధ్ర-కొమరాడ : పార్వతీ పురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, రాజ్యలక్ష్మి పురం గ్రామ సమీపంలో గల జంఝావతి బాధిత గ్రామాలలో గురువారం జంఝావతి సాధన సమితి ప్రతినిధులు బైక్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పార్వతీపురం లోని రాయగడ రోడ్డు వివేకానంద కాలనీ వద్దగల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి బైకు యాత్రను జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్ మరిశర్ల మాలతి కృష్ణమూర్తి ఆ సమితి ప్రతినిధులు వంగల దాలి నాయుడు, పాలక రంజిత్ కుమార్, ఈవి నాయుడు, తీళ్ళ గౌరీ శంకరరావు, వారణాసి శ్రీహరి, చుక్క చంద్రరావు, సిగడం భాస్కరరావు, ఎన్.బాలరాము, మేడిశెట్టి రామచంద్రరావు, చల్లారపు వెంకట నాయుడు తదితరులతో కలిసి బైక్ యాత్రను ప్రారంభించారు. కొమరాడ మండలంలోని శివిని, విక్రమపురం, అర్తాం, స్వామి నాయుడు వలస, గంగ రేగువలస, జంఝావతి జంక్షన్, రాజ్య లక్ష్మీపురం, కంది వలస, కుమ్మరి గుంట, కొత్త కంభవలస, అంకుళ్ళ వలస, సుందరాపురం తదితర గ్రామాలలో బైక్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల సర్పంచులు పెద్దలతో మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా మనల్ని ఊరిస్తున్న జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు సాధనకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రైతులంతా ముక్తకంఠంతో జంఝావతి కావాలని ఎలుగెత్తి కోరితే ప్రభుత్వా లు దిగివచ్చి జంఝావతి ప్రాజెక్టును పూర్తిచేస్తాయన్నారు. ఒడిస్సాలో, ఆంధ్రప్రదేశ్లో, కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉండటంతో ఈసారి జంఝావతి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో సాధించేందుకు అవకాశం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, రైతు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, రైతు, రైతు సంఘాలు, రైతు కూలీ సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. జంఝావతి సాధన కోసం ఈనెల 30న ఉదయం 9 గంటలకు జంఝావతి ప్రాజెక్టు వద్ద చేపట్టబోయే జల హారతి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే సిపిఐ, కాంగ్రెస్ తదితర పార్టీలు జంఝావతి సాధన సమితి కి తమ మద్దతు ప్రకటించాయన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని పూర్తిస్థాయి ప్రాజెక్టును సాధిస్తే ఈ ప్రాంతం వెనుకబాటు తనం పోతుందని, వలసలు నివారించబడతాయన్నారు. ముఖ్యం గా పేదరికం పోతుందన్నారు. కాబట్టి అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మొబైల్ టవర్స్ పూర్తి చేయాలి

కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశం

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో అసంపూర్తిగా ఉన్న మొబైల్ టవర్స్ పనులను తక్షణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. మొబైల్ టవర్స్ నిర్మాణం గృహ నిర్మాణాల పట్టాలపై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొబైల్ టవర్ల నిర్మాణంకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లాలో ఇంకా 16 మొబైల్ టవర్ల నిర్మాణం పూర్తి కావాల్సి ఉందని చెప్పారు. గుమ్మలక్ష్మీ పురం మండలం వడబాయి, కొమరాడ మండలం ఊటకోసు, వనబడి., సాలూరు మండలం సూరపాడు, చోర గ్రామాల వద్ద రహదారుల నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ చేశామని వాటిని త్వరితగతిన పూర్తి చేసి మొబైల్ టవర్ల నిర్మాణం వేగవంతం కావడానికి చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. పనులు ఆలస్యం చేస్తూ బాధ్యతారహితంగా పని చేస్తున్న వారికి షో కాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బత్తిలి, కొమరాడ మండలం ఉలికేసు, బదిలీ, టినుకు, సాలూరు మండలం లోనికిభద్ర పనులకు తక్షణం అంచనాలు సమర్పించాలని ఆదేశించారు. అటవీ ప్రాంతంలో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న గృహాలకు అటవీ అనుమతులు జారీ చేయుటకు నిబంధనలు పరిశీలించాలని అటవీ అనుమతుల జిల్లా స్థాయి కమిటీ ఇందులో భాగంగా చర్చించింది. 2005 సంవత్సరానికి ముందుగా గ్రామం ఉండాలని జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన తెలిపారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగం పర్యవేక్షకులు శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, బిసి, గిరిజన సంక్షేమ హాస్టళ్లను

జిల్లా అదనపు జడ్జి సౌమ్య జోసెఫిన్ సందర్శన



విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని జియ్యమ్మవలస చిన మేరంగి గిరిజన సంక్షేమ,ఎస్సీ బి సి, హాస్టళ్ళను ,జిల్లా అదనపు జడ్జి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. సౌమ్య జోసెఫిన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఎస్సీ, బిసి, గిరిజన సంక్షేమ హాస్టల్స్ లోని వసతులను పరిశీలించారు. విద్యార్థులు పడుకునే గదులు, హాస్టల్ పరిసరాలను, బాత్రూం లు, వంట గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులను పరిశీలించారు. హాస్టల్స్ పునఃప్రారంభించినప్పుడు మళ్ళీ వస్తానని, అప్పటికి మరమ్మతులు చేయించాలని, ఫ్యాన్లు, లైట్లు సక్రమంగా పని చేసేలా చూడాలని వార్డెన్ శ్రీనివాసరావుకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని ఆమె పేర్కొన్నారు.

అందులో బాటులో ఉండని సచివాలయ ఉద్యోగులు

విశాలాంధ్ర -జి.మాడుగుల: మండలంలోని మారుమూల గడుతూరు పంచాయతీ సచివాలయ సిబ్బంది అందుబాటులో లేక పంచాయతీ ప్రజల అవస్థలు ఎదుర్కొంటున్నారు. వివిధ సేవలు కోసమని సచివాలయానికి వెళ్తే సిబ్బంది అందుబాటులో లేక నిరసతో వెనుదిరిగాల్సిన పరిస్థితి ఉంటుందని విలపిస్తున్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులు సంబంధించి మార్పులు చేర్పులు కోసం గత మూడు రోజులుగా సచివాలయానికి వెళుతున్న అక్కడి డిజిటల్ అసిస్టెంట్ అందుబాటులో లేదని పంచాయతీ పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ పనులు వాయిదాలు వేసుకోని మూడు రోజులుగా రేషన్కార్డుల మార్పులు కోసం సచివాలయం చుట్టు తిరుగుతున్నామని మహిళాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి విధులకు ధుమ్మకొడుతున్న సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

ఆక్రమణ ల తొలగింపు కు కట్టుదిట్ట మైన చర్యలు : ఐటీడీఏ పీఓ



విశాలాంధ్ర-రంపచోడవరం: రంపచోడవరం, మారేడుమిల్లి మండల కేంద్రాలలో మెయిన్ రోడ్లకు ఇరువైపులా అక్రమ కట్టడాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తొలగించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో రంపచోడవరం, మారేడుమిల్లి మండలాలకు సంబంధిం చిన మండల రెవిన్యూ అధికారులతో, రోడ్డు భవనాల శాఖ అధికారులతో, పోలీస్ శాఖ అధికారులతో రోడ్డుకు ఇరువైపులా అక్రమ కట్టడాలు తొలగించేందుకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్, కె.ఆర్ కల్ప శ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రంపచోడవరం మండల కేంద్రంలో, మారేడుమిల్లి మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా అక్రమ కట్టడాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అదేవిధంగా 1/70 చట్టమునకు అనుగుణంగా అక్రమ కట్టడాలు తొలగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈనెల 30వ తారీకు ఉదయం నుండి అక్రమ కట్టడాల తొలగించేందుకు ఒక్కొక్క మండలానికి పది చొప్పున జెసిపిలు ఏర్పాటుచేసి టీం ల ద్వారా అక్రమ కట్టడాలు తొలగించడం జరుగుతుం దని తెలిపారు. రోడ్డుకి ఇరువైపులా ప్రభుత్వ స్థలములలో అక్రమ కట్టడాలు ఉన్న ఎడల వాటిని కూడా తొలగించాలని ఆయన అన్నారు. అక్రమ కట్టడాలకు సంబంధించిన షాపులకు కరెంటు తొలగించి ఎక్కడికక్కడ అక్రమ కట్టడాలు తొలగించాలని ఆయన అన్నారు. కొంతమంది గిరిజన నేతలు ఈ ప్రాంత గిరిజనులకు ఇబ్బంది పడుతున్నారని నాదృష్టికి రావడం జరిగిందని ఇటువంటి వాటిపై కూడా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంత గిరిజనులకు అభివృద్ధి చేయుటకు పక్కాగా ప్రభుత్వ నిబంధనలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అక్రమ కట్టడాలు తొలగించే సమయంలో రంపచోడవరం, మారేడుమిల్లి మండల కేంద్రాలలో మెడికల్ టీంలు అంబులెన్సులు మహిళా పోలీసులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రోడ్డు ఇరువైపులా అక్రమ కట్టడాలు తొలగింపులో ఎవరైనా గిరిజనులు ఉన్న యెడల అటువంటి వారిని గుర్తించి ఒక ప్రాంతంలో స్థలము ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అక్రమ కట్టడాలు తొలగించే సమయంలో ఫైర్ సర్వీస్ ఎక్కడికక్కడ అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అక్రమ కట్టడాలు తొలగించే సమయంలో ఆయా షాపులలో లోపల ఎవరు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ రంపచోడవరం మండల కేంద్రంలో 340 మందికి, మారేడుమిల్లి మండల కేంద్రంలో 218 మందికి అక్రమ కట్టడాలకు సంబంధించిన నోటీసులు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. అక్రమ కట్టడాల తొలగించేందుకు ఎక్కడికి అక్కడ మార్కింగ్ ఇచ్చి అక్రమ కట్టడాలు తొలగించాలని ఆమె అన్నారు. అక్రమ కట్టడాలు తొలగింపునకు ఈ ప్రాంత గిరిజనులు, ఈ ప్రాంత గిరిజన నేతలు సహకరించాలని ఆమె అన్నారు. రోడ్డుకిరువైపులా ఎక్కడైనా చెట్లు ఉన్నాయి ఎడల ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని ఆమె అన్నారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం, మారేడుమిల్లి మండల కేంద్రాలలో రోడ్డుకి ఇరువైపులా అక్రమ కట్టడాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తొలగించేందుకు ఎక్కడికక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎవరైనా అతిక్రమించిన ఎడల అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. సమావేశంలో తాసిల్దార్ బాలాజీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర,డిప్యూటీ తాసిల్దారులు శివ, శ్రీధర్, స్వామి,జిలాని, సబ్ ఇన్స్పెక్టర్లు వెంకట్రావు, షరీఫ్, పార్థసారథి, శ్రీనివాసరావు, వెంకటేష్, భూషణం, ఏఈలు శ్రీనివాసరావు, రాజశేఖర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సిహెచ్ నిర్మల, ఏసుబాబు, మండల సర్వే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కడపమహానాడులో మూడురోజులు గడిపిన పార్వతీపురం నియోజకవర్గ టిడిపి క్యాడర్

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం: కడపమహానాడు పండగలోపార్వతీపురం నియోజకవర్గ టిడిపి నాయకులు మంగళ,బుధ, గురువారాల్లో ఆనందంగా గడిపి, గురువారంరాత్రి అక్కడ నుండి బయలుదేరారు. మహానాడు పండుగకు నియోజకవర్గంలోని పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాలతో పాటు పార్వతీపురం పురపాలక సంఘం నుండి ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. మహానాడులో పసుపు సైనికుల ఆనందోత్సవంమధ్య మూడు రోజులు గడవడం ఎంతో ఆనందంగా ఉందని,మరువలేనిదన్నారు. నా తెలుగు కుటుంబం పేరిట నారా లోకేష్ యువగలం, స్త్రీ శక్తి, పేదల సేవలు సోషల్ రీ ఇంజనీరింగ్, అన్నదాతకు అండగా, కార్యకర్తలే అధినేత అంటూ ప్రకటించిన ఆరు సూత్రాలతో కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. జాతీయ పార్టీ అధ్యక్షులు , ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రసంగం, మహానాడులో నేతల ప్రసంగాలు కార్యకర్తల ప్రసంగాలు అందరిని ఉత్తేజపరిచినట్లు తెలిపారు.మహానాడులో జిల్లా మంత్రులతోను జిల్లా ఎమ్మెల్యేలతో, పార్వతీపురం, బొబ్బిలి ఎమ్మెల్యేలు విజయ్ చంద్ర, బేబీనాయనలతో ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవడంలో ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.మహానాడుకు వెళ్ళిన వారిలో మూడుమండలాలు, పురపాలక సంఘం నుండి టీడీపీ అధ్యక్ష ,కార్యదర్శులు కార్పొరేషన్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు గుంట్రెడ్డి శంకరరావు, బోను దేవిచంద్రమౌళి, పెంట సత్యంనాయుడు, పెంకి వేణుగోపాల నాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, గొరజాన చంద్రమౌళి, మజ్జి వెంకటేష్, పెంకి రామ్మోహన్ నాయుడు, గొట్టాపు వెంకటనాయుడు, బడే గౌరునాయుడు తదితర క్రియాశీలక నాయకులతో పాటు సీతానగరం మండలంనుండి వెళ్ళినవారిలో పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు,కంకణాలపల్లి అరవింద్ కుమార్, జొన్నాడ గరికయ్య,గాజాపు శ్రీనివాసరావు ,తెంటు వెంకటప్పల నాయుడు, తేలు చంద్రశేఖర్, బొన్నాడ సత్యనారాయణ, బలగ శ్రీనివాసరావు , సబ్బాన శ్రీనివాసరావు,బోగి శంకరరావు, తెంటు రామారావు,రెడ్డి సింహాచలం నాయుడు, గొట్టాపు అప్పారావు , కొల్లి సురేష్, కంద్యాన రవీంద్ర, బలగ ధనంజయ నాయుడు, తాన్న సత్యనారాయణ, పోల శ్రీనివాసరావు, మద్రాపు సత్యనారాయణ బూరాడ చిరంజీవి, మజ్జి సాయిదత్త, బోను శ్రీనివాసరావు, మజ్జి ధనంజయ,ప్రసాద్, బొమ్మినాయిని లక్ష్మణరావు, మనోహర్, తదితరులున్నారు. తిరుగు ప్రయాణంలో పలు తీర్థయాత్రలను కూడా సందర్శించినట్లు వారు తెలిపారు. .

ఆదివాసి ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయకపోతే ఉద్యమం మరింత ఉధృతం

అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆదివాసి స్పెషల్ డిఎస్ సాధన కమిటీ నాయకుల వినూత్న నిరసన

విశాలాంధ్ర-పాడేరు : ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం అంబేద్కర్ కూడాలి అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా చైర్మన్ కుడుములు కాంతారావు ఆదివాసీ సోషల్ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్. కోకన్వీనర్ కూడా రాధాకృష్ణ.మాట్లాడుతూ మెగా డీఎస్సీ నుండి ఆదివాసి పోస్టులు మినహాయించి 5 షెడ్యూల్ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని . ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహాయించే ఆలోచన చేయకపోవడం వలన ఆదివాసి ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులు చాలా ఆందోళన గురవుతున్నారు.ఇటీవల జరిగిన మహానాడులో కనీసం చర్చ లేకపోవడం ఆదివాసి నిరుద్యోగుల లో తీవ్రమైన ఆందోళన కలిగిస్తుందన్నారు. కావున అంబేద్కర్ విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరాశన తెలియజేయడం జరిగిందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెగా డీఎస్సీ నుండి ఆదివాసి ప్రాంతం పోస్టులు మినహించి ఆదివాసి ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని,ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ నాయకులు కే కోటి జయప్రసాద్ కోకన్వీనర్ జి భాను సిహెచ్ కోకన్వీనర్ వంతల నాగేశ్వరరావు రావు, కిమ్ముడు కొత్తయ్య ఎం చిరంజీవి, డిపి శంకర్, జల్లి రాజు బాబు, కోటి తదితరులు పాల్గొన్నారు.

75 శాతం ఉంటే మహిళలకు కుట్టు మిషన్లు : ఎంపీడీవో ఎం మల్లికార్జున్ రావు

విశాలాంధ్ర-కొమరాడ: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఇస్తున్న కుట్టు మిషన్ శిక్షణ సక్రమంగా ఇవ్వాలని ఎంపీడీవో ఎం మల్లికార్జున రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమాలను ఆయన పరిశీల చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 రోజుల శిక్షణ భాగంలో 75శాతం తప్పనిసరిగా హాజరు ఉండాలని లేదంటే ఎవరికి కుట్టు మిషను రాదని అనంతరం కుట్టు మిషన్లు శిక్షణ తరగతులు పరిశీలించారు అనంతరం మహిళలతో మాట్లాడుతూ మహిళలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రతిరోజు విధిగా మహిళలకు శిక్షణ ఇచ్చి వారికి టైలరింగ్ పై పూర్తి నైపుణ్యత సాధించే విధంగా శిక్షణ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళను వ్యక్తిగతంగా అభివృద్ధి చెంది కుటుంబాన్ని అభివృద్ధి చేసుకుంటే ఏదో ఒక రంగంలో రాణించే విధంగా ప్రతి ఒక్కరిని తయారు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కుట్టు మిషన్ల శిక్షణ సమయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కుట్టుమిషన్లు టైలరింగ్ ను నేర్చుకోవాలని సూచించారు. శిక్షణ సమయంలో సరైన లైట్లు సదుపాయం లేకపోవడంతో నిర్వాహకులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే ఇటువంటి ఇబ్బందులు లేకుండా లైట్లు ఫ్యాన్లు ఏర్పాటు చేసి శిక్షణను పూర్తిగా సౌకర్యవంతంగా అందించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో పంచాయతీ వేస్తున్న అధికారి రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

విశాలాంధ్ర..వై.రామవరం: కాకినాడ ప్రభుత్వాసుపత్రి లో చికిత్స పొందుతూ వై.రామవరం మండలం పనసల పాలెం గ్రామానికి చెందిన పల్లాల నాగిరెడ్డి(22) గురువారం మృతి చెందాడు.ఈ నెల 25 న పనసల పాలెం ప్రధాన రహదారి లో ఆర్టీసీ బస్సు, మోటారు సైకిల్ ఢీకొన్న ప్రమాదం లో ఇద్దరు యువకులు గాయపడిన విషయం విదితమే.కాగా నాగిరెడ్డి మృతదేహానికి గురువారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు బదిలీలు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు నాలుగవ తరగతి సిబ్బంది కుక్కు కమాటీలు వాచ్మెన్లు మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 23 15/05/25 ప్రకారం బదిలీలు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని డిడి అన్నదొరై తెలిపారు. ఈనెల 30వ తేదీన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహాయకులు మరియు హెచ్ డబ్ల్యు ఓ లకు బదిలీలు కౌన్సిలింగ్ ఐటిడిఎలో నిర్వహించడం జరుగుతుందని 31వ తేదీన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఎస్జిటి, ఎల్ పి హిందీ, ఎల్పీ తెలుగు ఉపాధ్యాయులకు బదిలీలు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని పత్రికా ప్రకటన ద్వారాతెలిపారు.

నవధాన్యాలు సాగు చేద్దాం... పుడమి తల్లిని బాగు చేద్దాం ....

విశాలాంధ్ర- జియ్యమ్మవలస: నవధాన్యాలు సాగుతో భూసారాన్ని పెంచవచ్చునని తద్వారా కలుపు నివారణ జరిగి రైతు వేసుకున్న పంటకు చీడ పీడ పురుగుల నుండి రక్షణ కలిగి అధిక దిగుబడి వస్తుందని ప్రకృతి వ్యవసాయ సాధకుడు లక్ష్మణరావు తెలిపారు. గురువారం చినకుదమ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పంట దిగుబడి, సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా నేలతల్లి బాగుంటేనే మనమంతా బాగుంటామని తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి మనిషి నగటున వారి సంపాదన లో నగభాగం వైద్యం కోనం ఖర్చు చేస్తున్న పరిస్థితులు దాపరిచాయని తెలిపారు. దీనంతటికి కారణం విషపూరితమైన ఆహార పదార్థాలను తయారు చేయడం, అధిక దిగుబడుల కోనం ఎరువులను విపరీతంగా వాడడమేనని తెలియజేశారు. ప్రతి రైతు కనీసం తనకున్న పొలంలో కుటుంబ సభ్యులు అవసరానికి సరిపడా ఎరువు లేని పంటను ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించాలని కోరుతు ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది స్వామి నాయుడు, గౌరు నాయుడు తో పాటు రైతులు వల్ల రాంబాబు మంత్రబుడ్డి గౌరునాయుడు, బోను రామినాయుడు, మరడాన మోహన్ రావు గులివల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.